ప్రజాజ్యోతి
నిజామాబాద్ కామారెడ్డి
సోమవారం | 14 | ఏప్రిల్ | 2025 | పేజీలు: 4

## రోడ్డుకు ఇరువైపులా కమ్మేస్తున్న ముళ్ల పొదలు



నాగిరెడ్డి పేట్,ఏప్రిల్13(ప్రజాజ్యోతి): నాగిరెడ్డిపేట్ మండలం లోని పోచారం ప్రాజెక్టు ప్రధాన కాలువకు ఆనుకొని ఉన్న ముళ్ల పొదలను తొలగించాలని గ్రామస్తులు కోరుతున్నారు. ఈ సందర్భంగా పోచారం ప్రధాన కాలువ 2వ డిస్ట్రిబ్యూటరీ నుంచి 3వ డిస్ట్రిబ్యూటర్ వరకు గల ముళ్ళ పొదలు రోడ్డును విస్తరించి ఉన్నాయని రోడ్డు ఇరువైపుల కంప చెట్లు పెరిగి రోడ్డును కమ్మేస్తున్నాయి. ప్రస్తుతం వరి కోతలు ప్రారంభం కావడంతో ఈ రహదారిలో ప్రయాణించడం కష్టంగా మారిందని నీటిపారుదల శాఖ అధికారులు స్పందించి ఈ ముళ్ళ పొదలను తొలగించాలని రైతులు, స్థానికులు కోరుతున్నారు.

# 27న చలో వరంగల్

### భారీగా ప్రజలు తరలివెళ్లాలి విజయవంతం చేయాలి

### సుమారు 6 వేల మంది తరలించే దిశగా కృషి



**బాన్సువాడ టౌన్ ప్రజా జ్యోతి 13.** బాన్సువాడ, ఏప్రిల్ 13 బీ అర్ ఎస్ పార్టీ ఏర్పాటు అయి 25 వసంతాలు కావస్తున్నా నేపత్యంలో బీ అర్ ఎస్ పార్టీ అధినేత, బీ ఆర్ ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కె టి అర్ అదేశానుసారాం ఈ నెల 27 న వరంగల్ లోని ఎలక తుర్తి లో లక్షలాది మంది తో నిర్వహించే రజతోత్సవ కార్యక్రమం కు బాన్సువాడ నియోజక వర్గం నుండి బీ అర్ ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు భారీగా తరలిరావాలని బీ అర్ ఎస్ పార్టీ నియోజకవర్గ నాయకుడు, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ షేక్ జుభేర్ సూచించారు. అదివారం ఆయన విలేకరులతో మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం లోకి వచ్చి 16 నెలలు గడుస్తున్నా, ఎన్నికల్లో ఇచ్చిన ఆర్ గ్యారంటీలు, 420 హామీలను నెరవేర్చలేదని, గతం లో మాజీ ముఖ్యమంత్రి కే సీ అర్ హయం లో రైతులను రాజులను చేస్తే, ఈ ప్రభుత్వం రేవంత్ రెడ్డి రైతులను ద్రోహులను చేస్తున్నారని ఆరోపించారు. రైతుల కష్టాలను చూసిన కె సీ అర్ 24గంటల ఉచిత కరంటు, కాళేశ్వరం ప్రాజెక్ట్ ద్వారా సాగునీటి ని అందించారని, రైతుల కు పంట పెట్టుబడి సాయం అందించిన ఘనత అన్నారు.కానీ ప్రస్తుత సీ ఎం రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీలను గాలికి వదిలేశారని దుయ్యబట్టారు.కాంగ్రెస్ సర్కారు రైతు సంక్షేమాన్ని పట్టించుకోవడం లేదని ఆరోపించారు. రుణమాఫీ చేయలేదని, కౌలు రైతులకు , ఉపాది హామీ కూలీలకు ప్రతి ఏటా 12 వేలు ఇస్తామని చెప్పి ,ఇప్పటికి వారిని పట్టించుకోకపోవడం విడ్డురం అని అన్నారు. బీ అర్ ఎస్ పార్టీ ది కేవలం అధికారం పోయిందని, ప్రజా గుండెల్లో అభిమానము పోలేదని అన్నారు. వరంగల్ సభకు పెద్దమొత్తం లో తరలించేలా ప్రతి ఒక్కరు కృషిచేయాలని చెప్పారు..ఎంతో మంది బీ అర్ ఎస్ పార్టీ హయం లో ఎంపిటిసి లు, ..మిగతా 2లో



### లబ్ధిదారులకు డబుల్ బెడ్ రూం ఇళ్ళ

## నిర్మాణ బిల్లు చెక్కుల పంపిణీ

**బాన్సువాడ టౌన్ ప్రజా జ్యోతి 13.** బాన్సువాడ నియోజకవర్గ పరిధిలోని నసురుల్లాబాద్ మండలానికి చెందిన డబుల్ బెడ్ రూం ఇళ్ళ నిర్మాణ బిల్లు చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేసిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారులు, బాన్సువాడ నియోజకవర్గ శాసన సభ్యులు పోచారం శ్రీనివాసరెడ్డి అదేవిధంగా నసురుల్లాబాద్ మంలానికి చెందిన నలుగురికి ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేసిన పోచారం బాన్సువాడ పట్టణంలోని తన నివాసం వద్ద నస్రుల్లాబాద్ మండల లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేసిన పోచారం నసురుల్లాబాద్ మండల స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, అధికారులు, లబ్ధిదారులు ఈ పంపిణీ కార్యక్రమాలలో పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా స్వామివారి రథోత్సవ వేడుకలు





రామారెడ్డి ఏప్రిల్ 13 (ప్రజా జ్యోతి) రామారెడ్డి మండల కేంద్రంలో ఆదివారం బ్రహ్మోత్సవాలలో భాగంగా శ్రీ సీతా రామచంద్రస్వామి రాజరాజేశ్వర ఉభయా ఆలయాల రథోత్సవ వేడుకలను అంగరంగ వైభవంగా కన్నుల విందుగా నిర్వహించారు. స్వామివారు ఉదయం రథోత్సవం పై ఊరేగింపు జరిపిన పిదప స్వామి వారిని పల్లకి సేవతో ఆలయ ప్రాంగణానికి డీజే చప్పుడుతో భాజా భజంత్రీలతో యువత రెట్టింపు ఉత్సాహంతో స్వామివారి సేవకు పాత్రులు అయ్యారు. అనంతరం స్వామివారి రథోత్సవం జరిపిన పిదప, వేడుకల్లో భాగంగా ఫ్రెండ్స్ యూత్ అసోసియేషన్ వారు భక్తుల సౌకర్యార్థం పులిహోర వితరణ చేయడం జరిగింది. ఆలయ కమిటీ వారు భక్తులు భారీగా మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. రథోత్సవానికి భారీగా భక్తులు యువకులు ప్రజలు తండోపతండాలుగా భారీ సంఖ్యలో రథోత్సవ వేడుకలో పాల్గొని ఇట్టి కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో ఉభయ ఆలయాల చైర్మన్ రంగు రవీందర్ గౌడ్, ధర్మకర్తలు, ఇన్చార్జి ఈవో ప్రభు గుప్తా, అసిస్టెంట్ లక్ష్మణ్, నాగరాజు, భరత్, ఉత్సవ కమిటీ అధ్యక్షులు వారి సిబ్బంది. అన్ని పార్టీల నాయకులు, ఉభయ ఆలయల సిబ్బంది. ఉభయ ఆలయాల అర్చకులు, ఉభయ ఆలయాల సహాయకులు, స్థానిక ఎస్సై నరేష్ , పోలీస్ సిబ్బంది. స్వచ్ఛంద సేవకులు, విశ్వహిందూ పరిషత్, బజరంగ్దళ్, సభ్యులు, భక్తులు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని ఇట్టి కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగింది.



### ఘనంగా అభయాంజనేయ స్వామి

## వార్షికోత్సవం

**కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి ఏప్రిల్ 13.** మున్సిపల్ పరిధిలోని స్వప్నలోక్ కాలనీలో గల శ్రీ అభయాంజనేయ స్వామి మొదటి వార్షికోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వేద పండితులు బ్రహ్మశ్రీ గంగవరం ఆంజనేయ శర్మ, యజ్ఞం సంపత్ కుమార్ శర్మ ,అర్చకులు సతీష్ పాండే, అజయ్ పాండే, సాయికుమార్ శర్మల ఆధ్వర్యంలో మొదటి వార్షికోత్సవం సందర్భంగా ఆలయంలో విశేష పూజలు యజ్ఞ హోమం, పూర్ణాహుతి, పంచామృత అభిషేకాలు సుహాసినులచే కళాశాలతో కుంకుమ పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా వేద పండితులు బ్రహ్మశ్రీ గంగవరం ఆంజనేయ శర్మ మాట్లాడుతూ కాలనీ పేరే స్వప్నలోక్ అని పేరు పెట్టుకోవడం చాలా అద్భుతంగా ఉందని, సంవత్సరం కాలంలోనే ఎంతో అత్యంత వైభవంగా నిర్మాణం అభివృద్ధి చేసుకోవడం జరిగిందని, కాలనీవాసుల సహకారంతో అద్భుతంగా ఆలయాన్ని అభివృద్ధి చేసుకున్నందుకు ప్రత్యేక అభినందనలు తెలిపారు. పోయేటప్పుడు మన వెంట ఏమి తిసుక వెళ్ళలేమని ఉన్నన్ని రోజులు బాగుండాలని ,తోచిన కాడికి సహాయం చేస్తూ అందరితో మంచి పేరు తెచ్చుకోవాలని కోరారు. అంతేకాకుండా మన పిల్లలకు మంచి మాటలు మంచి బుద్దులు నేర్పించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్పీఆర్ స్కూల్ యజమాన్యం కొమిరెడ్డి మారుతి, ఆలయ కమిటీ అధ్యక్షులు పవన్ కుమార్ శర్మ, కాలనీ అధ్యక్షులు సత్యనారాయణ, ఉపాధ్యక్షులు రమాశంకర్, కోశాధికారి సతీష్ , ప్రశాంత్, కాలనీవాసులు మహిళలు పాల్గొన్నారు.



## పూర్వ విద్యార్థుల అపూర్వ కలయిక

**ఎల్లారెడ్డి ఏప్రిల్-13(ప్రజా జ్యోతి)** మండలలంలోని జిల్లా పరిషత్తు బాలుర ఉన్నత పాఠశాల 1994-95 విద్యా సంవత్సరంలో పదవ తరగతి చదివిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ కలయిక ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఆదివారం మండల కేంద్రంలోని జీఎస్ఆర్ ఫంక్షన్ హాల్ ల్లో 1994-95 విద్యా సంవత్సరంలో పదవ తరగతి చదువుకున్న పూర్వ విద్యార్థులు అపూర్వ కలయికను నిర్వహించి పాఠశాలలో వారి పాత జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. విద్యార్థులు ఒకరిని ఒకరు కలుసుకొని వారి వారి కుటుంబాల పరిస్థితులను, యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. ఈ పాఠశాలలో విద్యను అభ్యసించిన రోజుల్లో గత స్మృతులను నెమరు చేసుకున్నారు. పాఠశాల స్థాయి విద్యను అభ్యసించిన రోజులు ఎంతో విలువైన రోజులని ఈ సందర్భంగా పలువురు పూర్వ విద్యార్థులు తమ మనోభావాలను వ్యక్తపరిచారు. తమ సహ విద్యార్థులు ఎవరైనా అనారోగ్యంతో, ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతుంటే వారికి అందరూ కలిసికట్టుగా ఆర్థిక సహాయం అందిస్తామని, అలానే పాఠశాల అభివృద్ధికి తమ వంతు కృషి చేస్తామని తెలిపారు. 30 సంవత్సరాల తర్వాత ఈ పాఠశాలలో తమ విద్యార్థులను తోటి ఉపాధ్యాయులను కలుసుకోవడం ఆనందంగా ఉందన్నారు. అనంతరం అప్పటి ఉపాధ్యాయులు జయదేవ్, కిషన్, షార పుల్లాక్, కిష్టయ్య లను విద్యార్థులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు వెంకటేశం, పద్మ శ్రీకాంత్, వెంకట్ రాములు, రమేష్ గౌడ్, యశ్వంత్ రావు, షేక్ మోహియిద్దీన్, తదితరులు పాల్గొన్నారు.

## 27న చలో వరంగల్

**మొదటి పేజీ తరువాయి...**

సర్పంచులు, ఇతరాత్ర పదవులు చేపట్టి, ప్రస్తుతం మౌనంగా ఉన్నవారందరు ధైర్యంగా ముందుకు రావాలని పార్టీ చేపట్టే కార్యక్రమం లో పాలుపంచుకోవాలని సూచించారు. ఈ నెల 15 న బాన్సువాడ లో ని భారత్ గార్డెన్ లో నిర్వహించే బీ అర్ ఎస్ పార్టీ కార్యకర్తల సన్నాహక సమావేశానికి స్థానిక సంస్థల ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత, నిజామాబాదు రూరల్ మాజీ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్‌లు హాజరవుతారని తెలిపారు. వరంగల్ సభకు సుమారు 6 వేల మందిని తరలించేలా దిశ నిర్దేశించనున్నారు. రైతుల బోనస్ డబ్బులుబోకస్ వాళ్ళు తీసుకుంటే ఎమ్మెల్యే మాట్లాడరే.బాన్సువాడ నియోజకవర్గం లోని కోటగిరి మండలం ఆరుగాలం శ్రమించి రైతులు పంటలు పండించి ధాన్యాన్ని ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలను విక్రహిస్తే, బోకస్ పేరులతో రైతుల బోనస్ డబ్బులను కొంతమంది కాంగ్రెస్ పార్టీ నాయకులు కాజేసిన స్థానిక రాష్ట్ర వ్యవసాయ సలహాదారుడు పోచారాం మౌనంగా ఉండడం వెనుక అంతర్యం ఏంటని జుభేర్ ప్రశ్నించారు. వెంటనే రైతుల బోనస్ డబ్బులను తీసుకున్న వారిని పట్టి రైతులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. లేదంటే ,త్వరలోనే బీ అర్ ఎస్ పార్టీ పేర్లు బయటపెట్టి ఉద్యమిస్తామని హెచ్చరించారు. కల్తీకల్లు బారిన పడి వందమంది అసిపత్రిలో చేరిన కనీసం ఎమ్మెల్యే పోచారం ఆబ్కారీ శాఖ అధికారులపై చర్యలు ఏవని జుభేర్ ప్రశ్నించారు. కేవలం గౌడన్నలను కొంతమందిని కక్ష పూరిత రాజకీయాలు చేయడం తప్ప, అసలు ఆబ్కారీ శాఖ అధికారులపై చర్యలు శూన్యం అని ఆయన హెద్దేవ చేశారు. వెంటనే కల్తీ కల్లు జరుగుతున్న పట్టించుకోని అధికారులను సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. అంతే కాకుండా ముఖ్యంగా గౌడన్నలు ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడడం సబబు కాదని, ప్రకృతిలో సహజంగా వచ్చే స్వచ్ఛమైన కల్లు ను ప్రజలకు అమ్మలని, కానీ కృత్రిమంగా తయారు చేసే కల్లు అమ్మవద్దని ఆయన హితవు పలికారు. ఈ కార్యక్రమం లో మోచి గణేష్, సాయిబాబా, రమేష్ యాదవ్, శివసూరి.అఫ్రోజ్, టేకుల్లా సాయిలు,కూర్మ గంగారం,సంజయ్ యాదవ్, రజాక్, గోపాల్, సంజీవ్, మహేష్, తదితరులు ఉన్నారు.

# 125 ఫీట్ల అంబేద్కర్ విగ్రహం దేశానికి ఆదర్శం!

### జంగం లింగం బిఆర్ఎస్ సీనియర్ నాయకులు
### నేడు అంబేద్కర్ జయంతి
### ఆర్టికల్ 3 వల్లే తెలంగాణ రాష్ట్రం సాకారమైంది
### అన్ని వర్గాల వారికి సమానత్వం
### రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్





**రామారెడ్డి, ప్రజా జ్యోతి (ఏప్రిల్ 14)** తెలంగాణ ప్రభుత్వం గత రెండు సంవత్సరాల క్రితం అప్పటి రాష్ట్ర ప్రభుత్వం నిర్మించిన 125 ఫీట్ల రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహ ఏర్పాటుకు రాష్ట్ర ప్రభుత్వం భారీ వ్యాయామంతో విగ్రహ ఏర్పాట్లను పూర్తి చేసింది. ఇందుకు తెలంగాణ ప్రభుత్వం గర్వించదగ్గ విషయం, గత ప్రభుత్వం బీఆర్ పార్టీ నిర్మించిన అంబేద్కర్ విగ్రహానికి సంబంధించిన విషయం విధితమే అంబేద్కర్ జయంతి సందర్భంగా ఈరోజు విగ్రహాన్ని రాష్ట్రవ్యాప్తంగా అన్ని గ్రామాలలో సైతం ఆవిష్కరిస్తున్నారు. అనంతరం విగ్రహ ఏర్పాటుకు సంబంధించి చాలా ఏండ్లు తెలంగాణ ఆకాంక్ష ఉన్నదని, దీనిపట్ల మంత్రి కేటీఆర్ సానుకూలంగా స్పందించారని అన్నారు. ప్రజల మనోభావాలకు అనుగుణంగా విగ్రహం ఏర్పాటు చేశారు. ప్రభుత్వ ఆధ్వర్యంలోనే విగ్రహాన్ని ప్రతిష్టించామని స్పష్టం చేశారు.నూతనంగా నిర్మిస్తున్న తెలంగాణ సచివాలయానికి రాజ్యాంగ నిర్మాత డా. బీఆర్. అంబేద్కర్ పేరు గతంలో రాష్ట మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ నిర్ణయించారు. ఈ మేరకు అప్పటి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి ఆదేశాలు జారీచేశారు. కొత్త సచివాలయానికి అంబేద్కర్ పేరు పెట్టడం తెలంగాణ ప్రజలకే గర్వకారణమని ఈ సందర్భంగా కేసీఆర్ వ్యాఖ్యనించారు. పార్లమెంటు కొత్త భవనానికి కూడా అంబేద్కర్ పేరు పెట్టాలని కేంద్రానికి లేఖ రాసినట్లు సమాచారం. కొత్తగా నిర్మిస్తున్న సచివాలయాని కి సంబంధించి తెలంగాణ ప్రభుత్వ%శీ% కీలక నిర్ణయం తీసుకుంది. కొత్త సచివాలయానికి అంబేద్కర్ పేరు ఖరారు చేశారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ తెలంగాణ సచివాలయానికి అంబేద్కర్ పేరు పెట్టడం దేశానికే గర్వకారణంగా భావిస్తున్నామని పేర్కొన్నారు. ఢిల్లీలో కొత్తగా నిర్మిస్తున్న పార్లమెంటు భవనానికి కూడా అంబేద్కర్ పేరు పెట్టాలని కేసీఆర్ డిమాండ్ చేశారు. దీనిపై తెలంగాణ అసెంబ్లీలో అప్పట్లో తీర్మానం చేశామని తెలిపారు.

### ఈ సందర్భంగా కేసీఆర్...!

తెలంగాణ రాష్ట్ర ప్రధాన పరిపాలనా సముదాయ భవనమైన సెక్రటేరియట్‌కు భారత సామాజిక దార్శనికుడు, మహా మేధావి డా. బీఆర్.అంబేద్కర్ పేరును నామకరణం చేయడం తెలంగాణ ప్రజలందరికీ గర్వకారణం. ఈ నిర్ణయం భారతదేశానికే ఆదర్శం. అంబేద్కర్ రాసిన రాజ్యాంగంలోని ఆర్టికల్ 3 వల్లే తెలంగాణ రాష్ట్రం సాకారమైంది. ప్రజలందరికీ అన్ని రంగాల్లో సమాన గౌరవం దక్కాలనే అంబేద్కర్ మహాశయుని తాత్వికతను తెలంగాణ ప్రభుత్వం అందిపుచ్చుకుని ముందుకు సాగుతోంది. ఎస్సీ,ఎస్టీ, బీసీ, మైనారిటీ, మహిళా వర్గాలతో పాటు అగ్రవర్ణాల్లోని పేదలకు కూడా మానవీయ పాలన అందిస్తూ అంబేద్కర్ రాజ్యాంగ స్ఫూర్తిని అమలు చేస్తోంది. అన్ని రంగాల్లో దార్శనికతతో ముందుకుపోతూ తక్కువ కాలంలోనే దేశానికి ఆదర్శంగా నిలిచిన తెలంగాణ రాష్ట్రం అంబేద్కర్ మహాశయుని పేరును రాష్ట్ర సచివాలయానికి పెట్టడం ద్వారా మరోసారి దేశానికి ఆదర్శంగా నిలుస్తోంది' అని స్పష్టం చేశారు.

### భారత నూతన పార్లమెంటు భవనానికి కూడా..!

డా. బీఆర్ అంబేద్కర్ పేరు పెట్టాలని ఏదో ఆషామాషీగా కోరుతున్నది కాదు. దేశ గౌరవం మరింతగా ఇనుమడించబడా లంటే భారత సామాజిక తాత్వికుడు రాజ్యాంగ నిర్మాత పేరును మించిన పేరు లేదనే విషయాన్ని అసెంబ్లీ సాక్షిగా ప్రకటించారు.అందుకు సంబంధించిన తీర్మానాన్ని కూడా తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ ఏకగ్రీవంగా తీర్మానించింది. తెలంగాణ ప్రభుత్వం డిమాండును పరిగణలోకి తీసుకుని నూతనంగా నిర్మిస్తున్న భారత పార్లమెంటు భవనానికి డా. బీఆర్.అంబేద్కర్ పేరును పెట్టాలని నిర్ణయించారు. అందుకు తెలంగాణ ప్రభుత్వం స్పందించి సహకరించాలని హితువు పలికారు.

### మాజీ సిఎం కేసీఆర్‌కు పాలాభిషేకాలు..!

తెలంగాణ నూతన సచివాలయానికి అంబేద్కర్ పేరు పెట్టడం కేసీఆర్ కు కృతజ్ఞతలు తెలియజేసిన పలు సంఘాల నేతలు ఇట్టి విగ్రహ ఆవిష్కరణ పై హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి. అనేక చోట్ల బిఆర్ఎస్ నేతలు కేసీఆర్ చిత్రపటాలకు పాలాభిషేకాలు చేస్తున్నారు. అంబేద్కర్ అసలైన నివాళి ఇదేనని తెలంగాణ రాష్ట్ర ప్రజలు, రాజకీయ విశ్లేషకులు, నేతలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.



## అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని.. మెగా రక్తదాన శిబిరానికి దాతలు తరలిరావాలి

### ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్ డాక్టర్ బాలు.

**కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి ఏప్రిల్ 13.** కామారెడ్డి జిల్లా తాడ్వాయి మండల కేంద్రంలో భారత రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతిని పురస్కరించుకుని తలసేమియా వ్యాధితో బాధపడుతున్న చిన్నారుల కోసం మెగా రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని రక్తదాతలు పెద్ద సంఖ్యలో విచ్చేసి రక్తదానం చేసి చిన్నారుల ప్రాణాలను కాపాడాలని ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్ డాక్టర్ బాలు,కామారెడ్డి రక్తదాతల సమూహ అధ్యక్షుడు జమీల్ హైమాద్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ బాలు, జమీల్ హైమాద్ లో మాట్లాడుతూ రక్తదానం చేసి చిన్నారుల ప్రాణాలను కాపాడి అంబేద్కర్ మహాశయునికి నివాళులు అర్పించాలని అన్నారు.రక్తదానం చేసిన రక్తదాతలకు ప్రశంస పత్రాలను అందజేయడం జరుగుతుందని అన్నారు. తాడ్వాయి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉదయం తొమ్మిది నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు ఈ రక్త దాన శిబిరం కొనసాగుతుందని రక్తదానం చేయాలనుకున్నవారు 9492874006 నంబర్ కి సంప్రదించాలని అన్నారు. ఈ సమావేశంలో ప్రధాన కార్యదర్శి డాక్టర్ పుట్ల అనిల్,ఉపాధ్యక్షులు వెంకటరమణ,ఎర్రం చంద్రశేఖర్, గంప ప్రసాద్ లు పాల్గొనడం జరిగింది.



## బిజెపి ఆధ్వర్యంలో గావ్ చలో-బస్తీ చలో అభియాన్ కార్యక్రమం

**కామారెడ్డి ప్రజాజ్యోతి ఏప్రిల్ 13.** భారతీయ జనతా పార్టీ రాష్ట్ర శాఖ పిలుపు మేరకు కామారెడ్డి పట్టణంలోని 33 వ వార్డులో ఆదివారం గావ్ చలో - బస్తీ చలో అభియాన్ కార్యక్రమంలో భాగంగా వార్డు సమావేశం నిర్వహించి,కాలని వాసులకు కరపత్రాలు ఇచ్చి బీజేపీ సాధించిన విజయాలు వివరించడం జరిగిందని బీజేవైఎం పట్టణ ప్రధాన కార్యదర్శి రాజగోపాల్ అన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఆయన మాట్లాడుతూ బీజేపీ పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా పార్టీ సంస్థాగత కార్యక్రమాలలో భాగంగా దేశంలోని అన్ని గ్రామాలు, పట్టణంలోని వార్డులలో గావ్ చలో - బస్తీ చలో అభియాన్ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందని, పార్టీ గత 45 సంవత్సరాలలో సాధించిన విజయాలు, భవిష్యత్తులో సాధించాలని పెట్టుకున్న లక్ష్యాలు ప్రతి కార్యకర్త తో పాటు ప్రజలకు కూడా వివరించడం ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం అని అన్నారు. బీజేపీ పార్టీ నరేంద్ర మోదీ అధికారంలోకి వచ్చిన తర్వాత దేశం అన్ని రంగాలలో ముందుకు దూసుకు పోతుందని, విప్లవాత్మక సంస్కరణలు, ఏళ్ల తరబడి పెండింగ్ లో ఉన్న సమస్యల పరిష్కారం, భవిష్యత్తు ప్రణాళిక లు ఇలా అన్ని రంగాలలో సమతూకంగా భారత్ ముందుకి వెళ్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి నరేందర్ రెడ్డి, స్టేట్ కౌన్సిల్ సభ్యులు విపుల్ జైన్, అసెంబ్లీ కన్వీనర్ లక్ష్మారెడ్డి, నాయకులు సంతోష్, వేణు, రాజేష్, భరత్ , సాయి, ప్రణయ్ తదితరులు పాల్గొన్నారు.



ఈ రోజు సీఎం రిలీఫ్ ఫండ్ నిధుల నుండి రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతి రెడ్డి సార్ ఆదేశంతో మన జక్రాన్ పల్లి గ్రామానికి చెందిన సుమారు 9 మందికి 1 బాణావత్ ఈరబాయ్ కి 26500.. 2 జైడి మల్లు బాయ్ కి 13500 .3.అర్సయాపిర్ దోస్తు %షీ% అసిఫ్ కు 28000 .4.ధనజా0య్ కి 60000 .5.. రత్నలా శేఖర్ గావు డ్ కు 12000 .6.పదకాంటీ శ్రీజ కు 20000 .7.ముస్కు గంగనార్సుకు 24000 .8.తోగారి రాంలు %శీ% రాజన్న కు 18000 .9.. మాలవత్ రాంలు %శీ% గన్య కు 26000 సీఎంర్ఫ్ చెక్కు లను పంపిణి చేసిన ఎక్స్ ఇన్చార్జి సర్పంచ్ ఎక్స్ ఎంపీటీసీకాట్ పల్లి నర్సారెడ్డి నిజామాబాద్ రూరల్ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు సొప్పరి వినోద్ అర్గుల్ పక్స్ చేర్మెన్ గంగారెడ్డి ఎక్స ఎంపీటీసీ గంగారెడ్డి మండల్ కాంగ్రెస్ పార్టీ కార్య దర్శి బంగ్లా వసంత్ రావ్ సైకిల్ టెక్స్ అక్బర్ జీతేందర్ నాయక్ మొతే సాయిలు జాక్రన్ పల్లి మండల సోషల్ మీడియా కోఆర్డినేటర్ నట్టా తిరుపతి కుసు-రుద్దీన్ తదితరులు పాల్గొన్నారు ఈ సందర్భంగా సీఎంఆర్ఎఫ్ నిధులను మంజూరు చేసిన ఎమ్మెల్యే భూపతి రెడ్డి గారికి బాధిత కుటుంబ సభ్యులు ధన్యవాదాలు తెలిపినారు జై కాంగ్రెస్ జై ఎమ్మెల్యే భూపతి రెడ్డి జై సీఎం రేవంత్ రెడ్డి



## వీడీసీ అరాచకానికి నిదర్శనం గీతా వనం నిప్పుతో తగలపెట్టడం.. వారి ఆగడాలకు పరాకాష్ట

**కోయేడి నర్సింహులు గౌడ్,**

**కల్లుగీత కార్మిక సంఘము కేజీ కస్,**

నిజామాబాదు. ఎర్గట్ల మండలం తాళ్ళ రాంపూర్ గీత, గౌడన్నల పై జరిగిన బహిష్కరణ, మహిళకు జరిగిన అవమానం కు జిల్లా, రాష్ట వ్యాప్తంగా సహకారం సానుభూతి రావడాన్ని తట్టుకోలేని వీడీసీ సభ్యులు గీతన్న జీవన ఆధారమైన ఈత వనాన్ని తగలపెట్టడం బక్క చిక్కిన బహుజన వృత్తిదారుల జీవితాలతో ఈ గ్రామాభివృద్ధి కమిటీ ఆడు కోవడం యంతవరకు సభబో గౌడులు బీసీ సంఘాలు, ప్రజాస్వామ్య వాదులు అలోచించి వీడీసీ లకు బుద్ధి చెప్పాలని బహుజనులందరు ఐక్యం ఐయ్యి వీడీసీ ల వ్యవస్థకు చరమగీతం పాడాలని, వారిపై చర్యలు తీసుకొని వెంటనే వారిని అరెస్ట్ చెయ్యాలని కల్లుగీత కార్మిక సంఘము కోరుకుంటుంది.

ఇట్లు,
పెద్ది వెంకటరాంలు,
కోయేడి నర్సింహాలు గౌడ్,
శ్రీరామ్ గౌడ్, శేకర్ గౌడ్.
కేజీ కస్, జిల్లా కమిటీ.

# జల్ సౌదాలో రివ్యూ

**నిర్వహించిన నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి మరియు ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ గారు అధికారులు**





ప్రాణహిత-చేవెళ్ల ప్యాకేజీ-22 కింద పనులు చేపట్టాలని, భూసేకరణ నిధులు వెంటనే విడుదల చేయాలని కోరిన షబ్బీర్ అలీ

తెలంగాణ ప్రాంతంలో సాగునీటి మౌలిక సదుపాయాలను వేగంగా, అభివృద్ధి చేసేందుకు ప్రాణహిత-చేవెళ్ల నిజామాబాద్ కామారెడ్డి నీటిపారుదల ప్రాజెక్టు ప్యాకేజీ-22ని ప్రభుత్వం అమలు చేయనున్నట్లు తెలంగాణ ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ ఆదివారం ప్రకటించారు.

జలసౌధలో నీటిపారుదల శాఖ మంత్రి కెప్టెన్ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఏర్పాటు చేసిన ఉన్నతస్థాయి సమీక్షా సమావేశానికి హాజరైన అనంతరం షబ్బీర్ అలీ మీడియాతో మాట్లాడుతూ ప్యాకేజీ-22కి సంబంధించి పెండింగ్‌లో ఉన్న భూసేకరణ నిధులన్నింటినీ జాప్యం లేకుండా విడుదల చేస్తామని చెప్పారు.

ఈ ప్రాంత రైతులకు కీలకమైన నీటిపారుదల పనుల పురోగతిని వేగవంతం చేసేందుకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు.

ప్రాణహిత-చేవెళ్ల ప్యాకేజీ-22 కోసం తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ఈ ప్రాజెక్టును త్వరలో పూర్తి చేస్తాం నిజామాబాద్ జిల్లావ్యాప్తంగా ఆయకట్టును స్థిరీకరించడం మరియు స్థిరమైన నీటి సరఫరా చేయడం ద్వారా వేలాది మంది రైతులకు ప్రయోజనం చేకూరుతుందని అన్నారు.

ఈ ప్రాంతంలో నీటిపారుదల నెట్‌వర్క్‌ను బలోపేతం చేయడానికి సమీక్షా సమావేశంలో అనేక ఇతర ముఖ్యమైన నిర్ణయాలు తీసుకున్నట్లు షబ్బీర్ అలీ పేర్కొన్నారు.

లీకేజీని అరికట్టేందుకు, ప్రవాహ సామర్థ్యాన్ని మెరుగుపరిచేందుకు ప్యాకేజీ-20 కింద నిజాంసాగర్ ఏకీకృత కాలువ వెంబడి కాంక్రీట్ గోడల నిర్మాణానికి ఆమోదం తెలిపినట్లు తెలిపారు.

ఎగ్జిక్యూటింగ్ కన్‌స్ట్రక్షన్ ఏజెన్సీతో సమన్వయంతో ప్యాకేజీ-21 కింద పనులు వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించినట్లు తెలిపారు.

ప్యాకేజీ-21ఎకు సంబంధించి ప్రాణహిత-చేవెళ్ల పథకం తరహాలో కొత్త రిజర్వాయర్‌ను నిర్మిస్తామని షబ్బీర్‌అలీ తెలిపారు.

రానున్న ఖరీఫ్ సీజన్‌లో దాదాపు 20 వేల ఎకరాలకు సాగునీరు అందేలా అవసరమైన నిధులు విడుదల చేయాలని ఆదేశాలు జారీ చేశామన్నారు.

ఇది ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలో వ్యవసాయానికి పెద్దపీట వేస్తోందని, సకాలంలో నీటి పంపిణీకి కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటోందని అన్నారు.

మునిపల్లి ఎత్తిపోతల పథకానికి సంబంధించి పెండింగ్‌లో ఉన్న బకాయిలను వెంటనే మంజూరు చేస్తామని, ఆర్మూర్ నియోజకవర్గంలోని నాలుగు చిన్న లిఫ్ట్ ఇరిగేషన్ పథకాల పునరుద్ధరణ పనులను ప్రారంభిస్తామని షబ్బీర్ అలీ తెలిపారు.

చౌటపల్లి లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్‌లో పైపులైన్ లీకేజీలను తక్షణమే మరమ్మతులు చేయాలని, సిద్దాపూర్ రిజర్వాయర్‌ను త్వరగా పూర్తి చేయాలని మంత్రి ఆదేశించారు.

నాగమడుగులో రబ్బరు డ్యాం నిర్మాణానికి సాధ్యాసాధ్యాలు చేపట్టి ముంపునకు గురికాకుండా, సమీపంలోని భూములను పరిరక్షిస్తామన్నారు.

లెండి ప్రాజెక్టుపై, ఏదైనా ప్రతిపాదనను ఖరారు చేసే ముందు అంతర్రాష్ట్ర ఒప్పందాలను అధ్యయనం చేయాలని మరియు సంభావ్య ప్రయోజనాలను అంచనా వేయాలని అధికారులను కోరినట్లు ఆయన చెప్పారు.

సింగీతం ప్రాజెక్టు వద్ద వరదల వల్ల దెబ్బతిన్న రక్షణ పనులను వెంటనే పునరుద్ధరించాలని మంత్రి ఆదేశించారని, కౌలాస్ నాలా ఆధునీకరణ అవకాశాలను తాజా అంచనాలను సమర్పించి పరిశీలించాలని అధికారులను ఆదేశించారని షబ్బీర్ అలీ పేర్కొన్నారు.

నిజాంసాగర్ డ్యామ్ సమీపంలోని 12 ఎకరాల భూమికి శాఖాపరమైన విధివిధానాల ప్రకారం నో అబ్జెక్షన్ సర్టిఫికెట్ జారీ చేయడం ద్వారా ఎకో టూరిజాన్ని ప్రోత్సహించాలని ప్రభుత్వం యోచిస్తోందని పేర్కొన్నారు.

మైనర్ ఇరిగేషన్ మరమ్మతులకు రెగ్యులర్ నిధులు మంజూరు చేస్తామని, నీటి సరఫరా, నిర్వహణకు అంతరాయం లేకుండా చూస్తామని హామీ ఇచ్చారు.

తెలంగాణ అంతటా, ముఖ్యంగా నిజామాబాద్ వంటి వెనుకబడిన ప్రాంతాలలో సాగునీటి సౌకర్యాలను పునరుద్ధరించడానికి మరియు విస్తరించడానికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని షబ్బీర్ అలీ అన్నారు.

సమగ్ర సమీక్ష నిర్వహించి నిర్ణయం తీసుకోవడంలో స్థానిక ప్రజాప్రతినిధులను భాగస్వామ్యం చేసినందుకు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

ఈ సమావేశంలో ఇంచార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు, టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్, నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి, జుక్కల్ ఎమ్మెల్యే లక్ష్మీకాంతరావు, జహీరాబాద్ ఎంపీ సురేష్ షెట్కార్, నీటిపారుదల శాఖ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# "చిట్టి తల్లికి చేయూత"



రుద్రూర్ ఏప్రిల్ 13 (ప్రజాజ్యోతి): రెండేళ్ల చిన్నారిని క్యాన్సర్ మహమ్మారి కమ్మేసింది. బొమ్మలతో ఆడుకోవాల్సిన పాపాయి క్యాన్సర్ వ్యాధితో పోరాడుతోంది. రుద్రూర్ గ్రామానికి చెందిన చింతల రాజు రేణుక నిరుపేద దంపతులు. వీరికి రెండు సంవత్సరాల కుమార్తె మహాన్విత ఈ చిన్నారి గత మూడు నెలలుగా క్యాన్సర్ వ్యాధితో బాధపడుతుందన్న విషయాన్ని ఎదుటివాళ్లకు సహాయం అందించాలి అన్న ఆలోచనతో ఉన్న కోనేరు ట్రస్ట్ అధినేత శశాంక్ కు స్థానిక బిజెపి నాయకులు విషయం తెలిపారు. స్పందించిన ఆయన వెంటనే ఎన్ఆర్ఐ కోనేరు ట్రస్ట్ ద్వారా బాధిత కుటుంబానికి తనవంతుగా ఐదు వేల రూపాయలు ఆర్థిక సాయం అందించారు. కోనేరు ట్రస్టు ద్వారా తన నెలవారి మందులకు సహాయంగా అందిస్తానని వారి కుటుంబ సభ్యులకు భరోసానిచ్చారు. ఎవరికేమైతే మాకేంటి అన్న ఈ రోజుల్లో ఇలాంటి మానవతావాదుల్ని చూసి సమాజం గర్విస్తోందని పలువురు కోనేరు శశాంక్ ట్రస్టు సేవల్ని కొనియాడుతున్నారు. ఈ చిన్నారికి ఆపద్బాంధవులా ఆదుకోవడానికి మరింత మంది కూడా తమ వంతుగా ముందుకొచ్చి తోచిన సహాయాన్ని అందించాలని పలువురు కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ జిల్లా కౌన్సిల్ మెంబర్ ప్రశాంత్ గౌడ్, మండల పార్టీ అధ్యక్షుడు ఆలపాటి హరికృష్ణ, మండల సీనియర్ నాయకులు కటికే రామ్ రాజ్, మండల ఉపాధ్యక్షుడు బేగరి వినోద్ కుమార్, మండల సీనియర్ నాయకులు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



# హనుమాన్ ఆలయానికి విరాళం

**రుద్రూర్, ఏప్రిల్ 13 (ప్రజాజ్యోతి):** రుద్రూర్ గ్రామానికి చెందిన తెల్ల గోపి స్వామి హనుమాన్ ఆలయ అభివృద్ధికి తన వంతుగా చందాల రూపంలో గత సంవత్సరంలో 11 వేల రూపాయలు, ఈ సంవత్సరంలో 6 వేల రూపాయలు చందాలు అందజేశారు. గత రెండు సంవత్సరాలనుండి ఆలయ అభివృద్ధికి తనవంతుగా సహాయ సహకారాలు అందజేస్తున్నారు. ఆయనకు శ్రీ ఆంజనేయ స్వామి ఆశీర్వాదాలు ఎల్లప్పుడు ఉండాలని హనుమాన్ ఆలయ కమిటీ నిర్వాహకులు, హనుమాన్ స్వాములు స్వామి వారిని వేడుకున్నారు.

# కామారెడ్డి జిల్లా కేంద్రంలో క్రైస్తవులు భారీ శాంతి ర్యాలీ

కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి ఏప్రిల్ 13. జిల్లా కేంద్రంలో సిఎస్ఐ చర్చ్ నుండి నిజాంసాగర్ చౌరస్తా వరకు శాంతి ర్యాలీ నిర్వహించి క్రొవ్వొత్తులతో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా క్రైస్తవ నాయకులు మాట్లాడుతూ తెలుగు రాష్ట్రాల్లో అంతర్జాతీయ క్రైస్తవ నాయకులు పాస్టర్ ప్రవీణ్ పగడాల మరణం యావత్ ప్రపంచంలో తీవ్ర దిగ్భ్రాంతి కలిగించిందని పాస్టర్ మరణం తెలుగు రాష్ట్రాలకు తీరని లోటని పేర్కొన్నారు. పాస్టర్ ప్రవీణ్ మరణం హత్యానా..? యాక్సిడెంటా..? ఎటు తేల్చలేక ప్రభుత్వం చివరకు దాన్ని రోడ్డు ప్రమాదంగా చెప్పడం చాలా బాధాకరమని వారు పేర్కొన్నారు ప్రవీణ్ పగడాల తెలుగు రాష్ట్రాల్లో క్రైస్తవుల పక్షాన ఎన్నో డిబేట్లో పాల్గొని దేవుని సువార్త ప్రకటించాడని ఎంతోమంది క్రైస్తవులకు మాదిరిగా తన సువార్త ప్రకటించారని అటువంటి నాయకున్ని మతోన్మాద శక్తులు హీనంగా చిత్రీకరించడం చాలా బాధాకరమని పేర్కొన్నారు. ప్రవీణ్ పగడాల ఆత్మకు శాంతి చేకూరాలని, వారి కుటుంబానికి దేవుడు ఆదరణ ఇవ్వాలని ప్రార్థన చేశారు. ఇంకా తెలుగు రాష్ట్రాల్లో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వాలు గట్టి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు అమాయకులైన పాస్టర్లను వేధింపులకు గురిచేస్తూ చర్చిలు




నడపకుండా అడ్డుకుంటూ సువార్త ప్రకటించకుండా ఆంక్షలు విధిస్తూ అనేక విధాలుగా ఇబ్బందులకు గురిచేస్తూ బాధపెడుతున్నారని అలాంటి వారిపై ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా రీజినల్ పాస్టర్ అసోసియేషన్ అధ్యక్షులు పాస్టర్ కృపాకర్ ,పాస్టర్ మాణిక్యం, సీనియర్ పాస్టర్లు సుందర్ రావు, జాషువా,సీఎస్ఐ పాస్టర్ పాస్టర్ స్టీవెన్ రమేష్, రెవరెండ్ ప్రకాష్ రెడ్డి, పాస్టర్ హోసన్నా, పాస్టర్ సుదర్శన్, పాస్టర్ పీటర్ నాయక్, పాస్టర్ జోసేఫ్, పాస్టర్ రత్నాకర్, పాస్టర్ ఫిలిప్ ,క్రిస్టియన్ నాయకులు యోసేఫ్,యేసురత్నం, ఇమ్మానియేల్ క్రైస్తవ సంఘాల విశ్వాసులు పాల్గొన్నారు.



## పెద్ద కొడప్గల్‌లో జొన్నల కొనుగోలు కేంద్రం ప్రారంభం

ప్రజా జ్యోతి జుక్కల్ ఆర్సీ ఏప్రిల్ 13 పెద్ద కొడపగల్ మండల కేంద్రంలోనీ సొసైటీ అవరణలో జొన్న కొనుగోలు కేంద్రాన్ని సొసైటి ఛైర్మెన్ హన్మంత్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మహేందర్ రెడ్డి కలిసి ప్రారంభించారు. ప్రభుత్వం ఏర్పాటుచేసిన జొన్నల కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని సొసైటీ చైర్మన్ హనుమంత్ రెడ్డి తెలిపారు. జొన్నలకు మద్దతు ధరగా క్వింటాలుకు 3371 రూపాయలు ఇస్తున్నట్టు తెలిపారు. రైతులు దళారులకు అమ్మి నష్టపోవద్దని సూచించారు. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మహేందర్ రెడ్డి మాట్లాడుతూ.. రైతులు పండించిన ప్రతి పంటను ప్రభుత్వమే మద్దతు ధరతో కొనుగోలు చేస్తుంది అని అన్నారు. మండల కేంద్రంలో జొన్నల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించడానికి కృషిచేసిన ఎమ్మెల్యే కాంతారావుకు మండల కాంగ్రెస్ నాయకులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సొసైటీ డైరెక్టర్లు నాగిరెడ్డి, హనుమయ్య, కిషన్, దస్తా రెడ్డి, కాంగ్రెస్ నాయకులు డాక్టర్ సంజీవ్, బసవరాజ్ దేశాయ్, గొండ విట్టల్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ జిన్నా రాములు, శ్రీనివాస్ గౌడ్, సొసైటీ సీఈఓ సందీప్, ఏఈఓలు రూప, రాజ్యలక్ష్మి, సొసైటీ సిబ్బంది,రైతులు. పాల్గొన్నారు.




## విద్యార్థులు సేవ కార్యక్రమంలో ప్రజలతో మమేకం అయితేనే వ్యక్తిగత గుర్తింపు

### కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ లక్ష్మినారాయణ

### హాజీపూర్ తండాలో

### ముగిసిన ఎన్ఎస్ఎస్ శిబిరం

ఎల్లారెడ్డి ఏప్రిల్- 13( ప్రజా జ్యోతి) సేవ కార్యక్రమంలో ప్రజలతో మమేకం అయి పాల్గొంటేనే సమాజంలో ఎవరికైనా ప్రత్యేకంగా వ్యక్తిగత గుర్తింపు వస్తుందని ఎల్లారెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ లక్ష్మీనారాయణ అన్నారు. ఎల్లారెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆధ్వర్యంలో ప్రథమ,ద్వితీయ, తృతీయ సంవత్సరం విద్యార్థులచే మండలంలోని హాజీపూర్ తండాలో గత వారం రోజులుగా నిర్వహించిన జాతీయ సేవా పథకం ప్రత్యేక శిబిరం యూనిట్-1 ఆదివారంతో ఘనంగా ముగిసింది. ముగింపు సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ లక్ష్మీనారాయణ మాట్లాడుతూ.. ఈ ప్రత్యేక శిబిరంలో ఉత్సాహంగా పాల్గొని అన్ని కార్యక్రమాలు విజయవంతంగా నిర్వహించిన డిగ్రీ కళాశాల విద్యార్థులను అభినందించారు. ఇక ముందు కూడా ఇటువంటి కార్యక్రమాలను నిర్వహించాలని కోరారు. స్వచ్ఛ భారత్,హరిత హారం,గ్రామ సర్వే వంటి కార్యక్రమాలు విద్యార్థులు చేపట్టటం అభినందనీయం అన్నారు. ఈ జాతీయ సేవా పథకంలో ఉత్సాహంగా పాల్గొని,సేవ స్ఫూర్తిని ప్రదర్శించిన విద్యార్థులకు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ లక్ష్మీనారాయణ ఎన్ఎస్ఎస్ సేవకపత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఇంచార్జ్ చంద్రకాంత్, అధ్యాపకులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## చుక్క గోపాల్‌కి భారత్ విభూషన్ అవార్డు 2025

ఎల్లారెడ్డి ఏప్రిల్ 13 (ప్రజా జ్యోతి) కామారెడ్డి జిల్లా ఎల్లారెడ్డి పట్టణానికి చెందిన చుక్క గోపాల్ గౌడ్ కి భారత్ విభూషన్ అవార్డు 2025 అవార్డును అందుకున్నారు. ప్రముఖ చిత్రకారుడు చుక్క గోపాల్ గౌడ్ కు ముంబాయి సంస్థ నేషనల్ ఆర్టిస్టుగా గుర్తించి అతడికి భారత్ విభూషన్ అవార్డును అందించారు. ఆదివారం హైద్రాబాద్లోని రవీంద్రభారతిలో తెలంగాణ భాషా సంస్కృతిక శాఖ సౌజన్యంతో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో ఆయన భారత్ విభూషణ్ అవార్డును అందుకున్నారు. రాష్ట్రంతో పాటు.. వివిధ ప్రాంతాల్లో ఆర్టిస్టుగా అనేకమైన విశ్లేషణాత్మకమైనటువంటి కళాకారుడిగా పేరు ప్రఖ్యాతలు సంపాదించినందుకుగాను నాకు ఈ విశిష్ట గౌరవం దక్కింది. అద్భుతమైన అవార్డును అందుకున్న గోపాల్ గౌడ్ను స్థానికులు అభినందనలు తెలిపారు.

## ఉపాధ్యాయ ఉద్యమ నాయకులు కామ్రేడ్ రమణకు జోహార్లు

### టి పి టి ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు చకినాల అనిల్ కుమార్



కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి ఏప్రిల్ 13. టి పి టి ఎఫ్ రాష్ట్ర పూర్వ అధ్యక్షులు కామ్రేడ్ కే రమణ అనారోగ్యంతో ఆదివారం మృతి చెందారు. ఆయన మృతి చెందడం చాలా బాధాకరమైన విషయమని టిపిటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు సకినాల అనిల్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. ఉపాధ్యాయునిగా ఉపాధ్యాయ విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం నిరంతరం ఒకవైపు శ్రమిస్తూనే, సమసమాజ స్థాపన కోసం, శ్రామిక వర్గాల అభివృద్ధి కోసం నిరంతరంఉద్యమ మార్గంలో పయనించిన రమణ కు టి పి టి ఎఫ్ రాష్ట్ర కమిటీ నివాళులర్పిస్తున్నదన్నారు. ఐక్యఉపాధ్యాయ నిర్మాణానికి ఆయన కృషి ఆదర్శనీయం. ఉపాధ్యాయునిగా రమణ అన్న మొదటి నుండి ఫెడరేషన్లో కార్యకర్తగా, నాయకునిగా ,ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షునిగా ఎన్నో ఉద్యమాలకు నాయకత్వం వహించి విద్యార్థుల పక్షాన ఉపాధ్యాయుల పక్షాన నిలబడి పోరాడిన నాయకుడిని ఫెడరేషన్ కోల్పోవడం తీరని లోటనీ పేర్కొన్నారు. రమణ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ రమణ అకాల మరణం పట్ల సంతాపాన్ని ప్రకటిస్తున్నాం అని ఆ ప్రకటనలో పేర్కొన్నారు.



## రానున్న రోజుల్లో రాష్ట్రంలో కాషాయ జెండా ఎగరడం కాయం

కామారెడ్డి ప్రజాజ్యోతి రూరల్ ఏప్రిల్ 13. బీజేపీ 46వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకోని గావ్ చలో బస్తీ చలో, కార్యక్రమంలో భాగంగా 13వ వార్డ్ టెక్రియాల్ లో కార్యక్రమం ఏర్పాటు చెయ్యడం జరిగింది. 191 బూత్ అధ్యక్షులు ముద్దాము హరీష్ చే జెండా ఆవిష్కరణ చేయటం జరిగింది. ఈ సందర్భంగా కార్యక్రమానికి ముఖ్య అతిధిగా బీజేపీ రాష్ట్ర నాయకులు ఉప్పునూతల మురళీధర్ గౌడ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా విచ్చేసిన మురళీధర్ గౌడ్ మాట్లాడుతూ ప్రతి ఇంటికి కేంద్రంలోని నరేంద్రమోదీ ప్రభుత్వం ప్రవేశపెడుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను తీసుకువెళ్లేందుకు విస్తత ప్రచారాలు చేపడుతున్నామన్నారు. రానున్న రోజుల్లో తెలంగాణలో కాషాయ జెండా ఎగరవేయడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. తర్వాత పెద్దమ్మ గుడి ఆవరణలో స్వచ్ఛత కార్యక్రమం చెప్పట్టడం జరిగింది ఈ కార్యక్రమంలో 192 బూత్ అధ్యక్షులు ఒడెం నరేష్,కామారెడ్డి బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షులు గడ్డమీధి నరేష్, కిసాన్ మోర్చ జిల్లా కార్యవర్గ సభ్యులు సుధాకర్ రావు, కిసాన్ మోర్చ పట్టణ అధ్యక్షులు గడ్డమీధి రాజు, ఓబీసీ మోర్చ పట్టణ ఉపాధ్యక్షులు మల్లుపేట రమేష్, బీజేవైఎం పట్టణ ఉపాధ్యక్షులు ప్రదీప్, బీజేవైఎం పట్టణ కార్యవర్గ సభ్యులు సతీష్, వేణు,సీనియర్ నాయకులు, ఒడ్డెం రమేష్, దూలం సంజీవులు, గడ్డమీధి సత్యనారాయణ, గడ్డమీది స్వామి,సాయి చరణ్, అరవింద్ తదితరులు పాల్గొన్నారు

## సీఎం రిలీఫ్ ఫండ్ నిరుపేదలకు వరం

### మండల కాంగ్రెస్ నాయకులు చిప్ప మోహన్



ప్రజా జ్యోతి జుక్కల్ ఆర్సీ ఏప్రిల్ 13 నిరుపేద కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయ నిధి వరం అని కాంగ్రెస్ నాయకులు చిప్ప మోహన్ అన్నారు. ఆదివారం రతన్ సింగ్ తండా కు చెందిన రాహుల్ కు 45000 రూపాయలు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కును ఆయన అందజేస్తారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు డాక్టర్ సంజీవ్, కల్లూరి పండరి, రాములు నాయక్ పాల్గొన్నారు.